

ఆసుపత్రిలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను పరామర్శిస్తున్న డీసీసీబీ చైర్మన్ కూరాకుల



## స్పీకర్‌కు మంత్రులు, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేల శుభాకాంక్షలు

రాష్ట్ర శాసన సభ స్పీకర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికై గురువారం బాధ్యతలు స్వీకరించిన గడ్డం ప్రసాద్ కుమార్‌కు ఉమ్మడి జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు గురువారం శుభాకాంక్షలు తెలియజేశారు. పోడియంలో ఆశీనులైన స్పీకర్ వద్దకు వెళ్లి విషెస్ చెప్పారు. స్పీకర్‌కు అభినందనలు తెలిపిన వారిలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు, పాయం వెంకటేశ్వర్లు, రాందాస్‌నాయక్, కోరం కనకయ్య తదితరులు ఉన్నారు. అలాగే, హైదరాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం కలిసి పరామర్శించారు.

# రైల్వే పాసులను పునరుద్ధరించాలి

- ఇజ్జత్ పాసులు, సీజన్ టికెట్లు అమల్లో ఉన్నాయో లేదో చెప్పాలి
- పార్లమెంటు సమావేశాల్లో ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు

ఖమ్మం, డిసెంబర్ 14: నిలుపుదల చేసిన జర్నలిస్టుల రైల్వే పాసులతోపాటు ఇతర వర్గాల ప్రజలకూ అందిస్తున్న రాయితీ పాసులను సత్వరమే పునరుద్ధరించి బీఆర్ఎస్ లోక్‌సభా పక్ష నేత, ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు



మాట్లాడుతున్న ఎంపీ నామా

వర్గాల ప్రజల కోసం గతంలో మంజూరు చేసిన నెలవారీ ఇజ్జత్ పాసులు, సీజన్ టికెట్లు ప్రస్తుతం అమల్లో ఉన్నాయో లేదో చెప్పాలని కోరారు. ఇందుకు కేంద్ర రైల్వే, సమాచార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ సమాధానమిచ్చారు. రైల్వేలో ప్రయాణించే ప్రతి వ్యక్తికి సగటున 53 శాతం రాయితీ ఇస్తున్నామన్నారు. దివ్యాంగులు, రోగులు, విద్యార్థులకు రాయితీలిస్తున్నట్లు చెప్పారు. అయితే, జర్నలిస్టుల రాయితీ పాసుల గురించి కేంద్ర మంత్రి మాట్లాడకపోవడం పట్ల ఎంపీ నామా నాగేశ్వరరావు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. గతంలో జర్నలిస్టులకు కల్పించిన రైల్వే పాసుల సౌకర్యాన్ని ఇప్పుడు ఎందుకు అమలు చేయడంలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలో జరుగుతున్న పార్లమెంటు సమావేశాల్లో గురువారం ఆయన మాట్లాడారు. తక్కువ ఆదాయ

## టెన్త్ విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించండి: డీడీ

మామిళ్లగూడెం, డిసెంబర్ 14: వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున వసతిగృహాల్లో ఉంటూ టెన్త్ చదువుతున్న విద్యార్థుల పట్ల సంక్షేమ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఎస్సీ అభివృద్ధి శాఖ ఉప సంచాలకుడు (డీడీ) కస్తాల సత్యనారాయణ సూచించారు. వసతిగృహాల సంక్షేమ అధికారులతో ఐడీవోసీలో గురువారం నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. ఈ వార్షిక పరీక్షల్లో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రణాళికలు రూపొందించి చదివించాలని సూచించారు. విద్యార్థులకు పరీక్షలపై అవగాహన కల్పించేందుకు ఈ నెల 17న ప్రేరణ కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. సూపరింటెండెంట్, ఏఎస్‌డబ్ల్యూవోలు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ కోసం యువకుడి సైకిల్ యాత్ర

కొత్తగూడెం ఎడ్యుకేషన్, డిసెంబర్ 14: 'పర్యావరణ పరిరక్షణకు అందరూ నడుం బిగించాలి.. పర్యావరణాన్ని కాపాడుకోకపోతే మానవ మనుగడ లేదు' అని గ్రహించిన ఓ 22 ఏళ్ల యువకుడు సైకిల్‌యాత్రను ప్రారంభించారు. ఏకంగా 3,500 కిలోమీటర్లు సైకిల్‌పై తిరుగుతూ అందరికీ అవగాహన కల్పిందుకు ముందుకొచ్చారు. అతడే పశ్చిమబెంగాల్ కోల్‌కతాకు చెందిన పరాగ్ మైతి. బిజినెస్ మేనేజ్‌మెంట్‌లో డిగ్రీ పూర్తి చేసిన ఆ యువకుడు పర్యావరణ పరిరక్షణ కోసం గత నెల 10న కోల్‌కతాలో సైకిల్ యాత్ర చేపట్టాడు. జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్ నుంచి భద్రాచలం మీదుగా గురువారం కొత్తగూడేనికి చేరుకున్నారు. ఇక్కడి నుంచి వరంగల్ వెయ్యి స్తంభాల గుడికి వెళ్లనున్నట్లు చెప్పాడు. పర్యావరణాన్ని పరిరక్షించాలనే సంకల్పంతో 'సేవ్ ది ప్లానెట్' నినాదంతో సైకిల్‌యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపాడు. మొత్తం ఆరు రాష్ట్రాల్లో 3,500 కిలోమీటర్లు ప్రయాణించాల్సి ఉందని, ఇప్పటికే వెయ్యి కిలోమీటర్లు పూర్తి చేశానని చెప్పాడు. మరో 44 రోజుల్లో కోల్‌కతాకు చేరుకుంటానని అన్నాడు.

## 'సైబర్ క్రైం'పై రెజొనెన్స్ విద్యార్థులకు అవగాహన సదస్సు

ఖమ్మం ఎడ్యుకేషన్, డిసెంబర్ 14: సైబర్ నేరాల గురించి నగరంలోని రెజొనెన్స్ జూనియర్ కళాశాలలో గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ నరసింహారావు మాట్లాడుతూ.. మొబైల్ ఫోన్ వినియోగించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930కి సమాచారం ఇవ్వాలన్నారు. మార్ఫింగ్, హ్యాకింగ్ వంటి అంశాలపై అవగాహన ఉండాలన్నారు. కళాశాల డైరెక్టర్లు నాగేంద్రకుమార్, శ్రీధర్‌రావు, ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల నిర్మూలనలో యువతే కీలకం: సీఐ

ఖమ్మం ఎడ్యుకేషన్, డిసెంబర్ 14: మాదక ద్రవ్యాల నిర్మూలనలో యువతే కీలకమని టూటౌన్ సీఐ కుమారస్వామి అన్నారు. దాని నిర్మూలనలో వారు భాగస్వాములు కావాలని సూచించారు. నగరంలోని కాకతీయ యూనివర్సిటీ పీజీ కళాశాలలో గురువారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. నేటి యువత మత్తు పదార్థాలకు బానిసై జీవితాలను ఛిద్రం చేసుకుంటున్నారని అన్నారు. మాదక ద్రవ్యాల వాడకం వల్ల కలిగే అనర్థాలపై ప్రచారం చేసి ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని కోరారు. ప్రిన్సిపాల్ డాక్టర్ రవికుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

# 'సీతారామ' పనుల్లో వేగం పెంచాలి

- ప్రాజెక్టు పూర్తయిన తర్వాత 'బుగ్గవాగు'ను అనుసంధానిస్తాం
- సాగర్ ఆయకట్టులో యాసంగి నీటిపై రైతులకు స్పష్టతనివ్వాలి
- సాగునీటి ప్రాజెక్టుల సమీక్షలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఖమ్మం, డిసెంబర్ 14: సీతారామ ప్రాజెక్టు పనుల్లో వేగం పెంచాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులకు సూచించారు. ఆయా పనులను త్వరితగిన పూర్తి చేసేలా కార్యాచరణ రూపొందించాలని అన్నారు. వివిధ సాగునీటి ప్రాజెక్టులపై హైదరాబాద్‌లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డిలతో కలిసి గురువారం నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. సీతారామ ప్రాజెక్టులో ఇప్పటి వరకూ జరిగిన పనుల్లో పురోగతి లేదని అన్నారు. ప్రాజెక్టు



సమీక్షలో పాల్గొన్న డిప్యూటీ సీఎం భట్టి, చిత్రంలో మంత్రులు తుమ్మల, పొంగులేటి

ద్వారా హెడ్ వర్క్స్‌కు ఎంత ఖర్చు చేయాలి? కాల్వలకు ఎంత ఖర్చు చేయాలి? భూ సేకరణకు ఎన్ని నిధులు అవసరమవుతాయి? అనే అంశాలపై వెంటనే సమగ్ర నివేదికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఎట్టిపరిస్థితుల్లోనూ పనులు త్వరితగిన పూర్తి చేసేలా కార్యాచరణ ఉండాలని ఆదేశించారు. అలాగే, ఖమ్మం జిల్లాలోని బుగ్గవాగు చెక్‌డ్యాం గతంలో తాను మంత్రిగా ఉన్న సమయంలో మంజూరు చేసి నిర్మించామన్నారు. ఇప్పుడు బుగ్గవాగు పనులు పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సీతారామ పూర్తయిన తర్వాత బుగ్గవాగును దానికి అనుసంధానం చేస్తామని తెలిపారు. అలాగే, నాగార్జునసాగర్ ఆయకట్టు పరిధిలో యాసంగికి సాగునీరు ఇచ్చే అంశంపై రైతులకు స్పష్టతనివ్వాలని సూచించారు.

# విద్యార్థులు క్రీడల్లోనూ నైపుణ్యం సాధించాలి

**గిరిజన పాఠశాలల జిల్లా స్థాయి క్రీడల ప్రారంభంలో ఐటీడీఏ డీడీ**

పాల్వంచ రూరల్, డిసెంబర్ 14: క్రీడాకారులు తాము ఆడే క్రీడల్లో నైపుణ్యం సాధించాలని భద్రాచలం ఐటీడీఏ డిప్యూటీ డైరెక్టర్ మణెమ్మ సూచించారు. అలా చేస్తే విజయాలు వాటంతటవే వస్తాయని అన్నారు. మండలంలోని కిన్నెరసాని క్రీడా పాఠశాలలో మూడు రోజుల పాటు జరిగే జిల్లా స్థాయి గిరిజన పాఠశాలల క్రీడా పోటీలను గురువారం ఆమె ప్రారంభించి మాట్లాడారు. ఈ క్రీడల్లో ఉమ్మడి జిల్లాలోని దమ్మపేట, పాల్వంచ, ఇల్లెందు, మణుగూరు, దుమ్ముగూడెం, వైరా, ఖమ్మం డివిజన్ల నుంచి దాదాపు 600 మంది క్రీడాకారులు హాజరయ్యారని, పలు విభాగాల్లో ప్రతిభ చూపిన 240 మందిని రాష్ట్రస్థాయికి ఎంపిక చేస్తామని అన్నారు. రాష్ట్రస్థాయి క్రీడాపోటీలు కూడా జనవరిలో ఇదే పాఠశాలలోనే జరుగుతాయన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలకు సమ ప్రాధాన్యమివ్వాలని సూచించారు. అనంతరం భద్రాచలం, ఖమ్మం డీడీలు మణెమ్మ, విజయలక్ష్మిలు క్రీడా పతాకావిష్కరణ చేసి క్రీడా జ్యోతిని వెలిగించారు. బెలూన్లు గాలిలోకి వదిలి క్రీడలు ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. క్రీడాకారులు మార్చ్‌ఫాస్ట్ చేసి అధికారులకు క్రీడా వందనం సమర్పించారు. అనంతరం భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ హాజరై క్రీడాకారులను అభినందించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు వీరకుమారి, శోభారాణి, రమణయ్య, నాగేశ్వరావు, జహీరుద్దీన్, చంద్రమోహన్, నరసింహారావు, రూపాదేవి, తిరుమలరావు, రవి, బుచ్చిరాములు, శారద, వీరమ్మ, సుభద్ర తదితరులు పాల్గొన్నారు.



క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న ఐటీడీఏ డీడీ మణెమ్మ

## అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి: నవీన్‌బాబు

కొత్తగూడెం అర్బన్, డిసెంబర్ 14: అవకాశాలను అందిపుచ్చుకొని జీవితంలో స్థిరపడి, ఉన్నతశిఖరాలను అధిరోహించాలని రూరల్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ (ఆర్ఎస్ఈటీఐ) డైరెక్టర్ నీరుడు నీవీన్‌బాబు సూచించారు. పట్టణంలోని స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో సెల్‌ఫోన్ రిపేరింగ్‌లో నెల రోజులుగా శిక్షణ ఇచ్చారు. గురువారం శిక్షణ పూర్తయిన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మరిన్ని వివరాలకు 78422 95972 నెంబర్‌లో సంప్రదించాలన్నారు.

## 21న యువ కళాకారుల ఎంపిక

కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 14 : 27వ జాతీయ యువజనోత్సవాలు సందర్భంగా జిల్లా స్థాయి యువ కళాకారుల ఎంపికలు ఈ నెల 21న కొత్తగూడెం క్లబ్‌లో నిర్వహించనున్నట్లు డీవైఎస్‌వో పరంధామరెడ్డి గురువారం తెలిపారు. ఆసక్తి ఉన్న యువథ ఈ నెల 19లోపు తమ వివరాలను పంపాలని సూచించారు. సమాచారం కోసం 95 05423226 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

# దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో ఎదగాలి: డీఈవో

కొత్తగూడెం ఎడ్యుకేషన్, డిసెంబర్ 14: దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో ఎదగాలని డీఈవో వెంకటేశ్వరాచారి సూచించారు. దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా మండలంలోని బాబూ క్యాంపు ప్రభుత్వ పాఠశాల భవిత కేంద్రంలో గురువారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అనంతరం దివ్యాంగులకు ఆటల పోటీలు, చిత్రలేఖనం పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. అలింకో సంస్థ ద్వారా మంజూరైన ట్రై సైకిళ్లు, వీల్‌చైర్స్, వినికిడి యంత్రాలను అందజేశారు.

**తొలిమెట్టు, ఉన్నతి లక్ష్యాలు సాధించాలి**

జిల్లాలో అమలవుతున్న 'తొలి మెట్టు', 'ఉన్నతి', 'లక్ష్య' కార్యక్రమాలను సమర్థంగా అమలు చేస్తే పిల్లలు ఆశించిన సామర్థ్యాలు సాధిస్తారని రాష్ట్ర మానిటరింగ్ బృంద సభ్యుడు ప్రొఫెసర్ రవికాంతరావు అన్నారు. రాష్ట్ర పరిశీలన బృందం తరఫున గురువారం జిల్లాలోని 6 మండలాల్లో ఉన్న 15 పాఠశాలలను సందర్శించి ఆయా కార్యక్రమాల అమలు తీరును పరిశీలించారు. అనంతరం కొత్తగూడెంలోని సింగరేణి ఉన్నత పాఠశాలలో జరిగిన సమీక్షలో మాట్లాడారు.

## శ్రీవారిని దర్శించుకున్న మేయర్ కుటుంబ సభ్యులు

ఖమ్మం, డిసెంబర్ 14: ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ – రామబ్రహ్మం దంపతులు కుటుంబ సభ్యులతో కలిసి గురువారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలతోపాటు ఖమ్మం జిల్లా నగర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని దేవదేవుణ్ని కోరుకున్నట్లు చెప్పారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ



నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073

నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616